
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 30 జూన్ 2025 పేజీలు : 10



## ప్రమాదకరంగా ప్రధాన రహదారి



కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్లే ప్రధాన రహదారి బాలాజీ నగర్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు పూర్తిగా డ్యామేజ్ అయ్యి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆదివారం తెలుగుదేశం పార్టీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు నాయకులతో కలిసి వెళ్లి రహదారిని పరిశీలించారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రహదారిలో ముఖ్యంగా కూడలి వద్ద రోడ్డు నాణ్యత లేకపోవడంతో కోతకు గురై అస్తవ్యస్తంగా ఉండడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి

# రావమ్మ మహాలక్ష్మీ

### పల్లె వెలుగు బస్సు ఎక్కడ

### పల్లెలో కనిపించని పల్లె వెలుగులు బస్సులు

### ఆవేధన వ్యక్తం చేస్తున్న గ్రామీణ విద్యార్థులు, మహిళలు

పల్లెల్లో నివసించే ప్రజల రవాణా సౌకర్యం కోసం పల్లె వెలుగు బస్సులు నడిచేవి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులను పల్లెల్లో ప్రవేశపెట్టి నడిపించేది. కానీ అవి ఇప్పుడు కనిపించడం లేదు. కేవలం పట్టణానికి పరిమితం కావడంతో పల్లెల్లో రవాణా అస్తవ్యస్తంగా మారిందని గ్రామీణ విద్యార్థులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి బస్సు సౌకర్యం లేని గ్రామాలను పరిశీలించి పల్లెల్లో పల్లె వెలుగు బస్సులు నడిపే విధంగా కృషి చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో అందేవిధంగా చూడాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే నిడమనూరు మండలానికి చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు తమ వినతులు సమర్పించారు. ఇప్పటికైనా ఆర్టీసీ స్పందించి బస్సులను ప్రవేశపెట్టి రవాణా సౌకర్యం కల్పించాలని నిడమనూరు మండల ప్రజలు కోరుతున్నారు.





## ఆర్ అండ్ బి రోడ్లన్నీ డబుల్ రోడ్లు గా మారుస్తా

### సంస్థాన్ నారాయణపురం నుంచి లచ్చమ్మ గూడెం అంతంపేట వరకు డబుల్ రోడ్డు మంజూరు చేస్తా

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ

# రావమ్మ మహాలక్ష్మీ..

**పల్లె వెలుగు బస్సు ఎక్కడ**

**పల్లెల్లో కనిపించని పల్లె వెలుగులు బస్సులు**

**ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామీణ విద్యార్థులు, మహిళలు**




**నిడమనూరు,జూన్ 29(ప్రజాజ్యోతి):** పల్లెల్లో నివసించే ప్రజల రవాణా సౌకర్యం కోసం పల్లె వెలుగు బస్సులు నడిచేవి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులను పల్లెల్లో ప్రవేశపెట్టి నడిపించేది. కానీ అవి ఇప్పుడు కనిపించడం లేదు. కేవలం పట్టణానికి పరిమితం కావడంతో పల్లెల్లో రవాణా అస్తవ్యస్తంగా మారిందని గ్రామీణ విద్యార్థులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి బస్సు సౌకర్యం లేని గ్రామాలను పరిశీలించి పల్లెల్లో పల్లె వెలుగు బస్సులు నడిపే విధంగా కృషి చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో అందేవిధంగా చూడాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే నిడమనూరు మండలానికి చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు తమ వినతులు సమర్పించారు. ఇప్పటికైనా ఆర్టీసీ స్పందించి బస్సులను ప్రవేశపెట్టి రవాణా సౌకర్యం కల్పించాలని నిడమనూరు మండల ప్రజలు కోరుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటి ఉచిత మహిళా బస్సు ప్రయాణం ఈ పథకం బాగానే ఉన్నా కానీ పల్లెటూర్లకు చేరని పల్లె వెలుగుల బస్సుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.పల్లెటూరు మహిళలు తమ గ్రామాలకు రోడ్లు ఉన్న కానీ ఇంకా మాకు బస్సులు రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పల్లెటూరు నుండి పట్నం రావాలంటే ఆటోల వైపే చూడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. కరోనా కంటే ముందు ప్రతి పల్లెకి బస్సులు చేరేవని కరోనా కాలం తర్వాత పల్లెలకు బస్సులు పంపించడమే మానేశారని వాపోతున్నారు. పథకం అద్భుతంగా ఉన్న తమ దరిచేరినప్పుడు వీటివల్ల ఏమిటి ఉపయోగం అని వ్యక్తం చేస్తున్నారు. అనేక ప్రాంతాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం బయటికి వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. కేవలం జాతీయ రహదారులపై మాత్రమే మారుమూల రహదారులకు చేరుకున్న సమయానికి ఆర్టీసి బస్సులు రాక, పల్లెల నుండి మండల నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కేంద్రాలకు చేరుకునే ప్రయత్నంలో మళ్లీ ప్రైవేట్ వాహనాలపై ఆధారపడే పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది. ప్రభుత్వ నిర్ణయం బాగానే ఉన్నా అసలు బస్సులు రాని పల్లెల నుండి మహిళలు ఏలా ప్రయాణం ఎలా చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. గత పాలకుల నిర్లక్ష్యమే వల్లన పల్లె వెలుగు బస్సులు మొత్తం ప్రధాన పట్టణాలకు పరిమితం కావడంతో ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే ప్రజలు అధిక రవాణా ఛార్జీలతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికి గ్రామీణ ప్రాంతాలకే కాదు కొన్ని మండల కేంద్రాల్లో కూడా బస్సు సౌకర్యం లేదంటే అతిశయోక్తి కాదు. నూతన సర్కార్ మహిళా సౌలభ్యం కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం హర్షించదగ్గదే కానీ, ఆ పథకం సంపూర్ణంగా అమలు జరిగి ప్రతి మహిళకు న్యాయం జరగాలంటే ప్రతి పల్లెవెలుగు రావాలని ప్రభుత్వం దానిపై దృష్టి సారించాలని పల్లెటూరు గ్రామాల మహిళలు కోరుతున్నారు.పల్లెకు పల్లె వెలుగు రావడం వల్ల ప్రజలు విద్యార్థులుకు కూడా చాలా మేలు జరుగుతుందని సురక్షిత ప్రయాణం కూడా అందుతుందని ఆర్థిక నష్టం కూడా జరుగదని అంటున్నారు. ఈ విషయమై కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు తొందరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పల్లెల్లో ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించేలా చూడాలని మహిళలు అంటున్నారు. -నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఇలా... నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గతంలో 189 గ్రామ పంచాయతీలతో పాటు నూతనంగా మరో 06గ్రామ పంచాయతీలు ఏర్పాటు కాగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మొత్తం 196 గ్రామ పంచాయతీలల్లో సుమారు 100 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు తిరగడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా నిడమనూరు మండలంలో 10 గ్రామ పంచాయతీలకు మినహా మిగిలిన 19 పంచాయతీలకు బస్సు సర్వీస్ లేవని పలువురు ఆరోపించారు. దీంతో పాటు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ప్రతి గ్రామానికి బస్సులను పునఃప్రారంభించాలని ప్రజలు ,అధికారులు కోరుతున్నారు.

## నేటి యువతకు ఆదర్శనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న

**సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసిన సిఐ చరమందరాజు**



**గరిడేపల్లి,జూన్ 30(ప్రజా జ్యోతి):** తాడిత పీడిత ప్రజల కోసం స్వచ్ఛమైన పోరాటాలు చేసిన సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడ ని హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో జమీందారు జాగిర్దా ర్ ఆగడాలను సహించలేక కదుపు మండి కత్తి పట్టిన సామాన్యుడు బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు.భారతదేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పేరు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. పాపన్న విగ్రహం ఏర్పాటుకి అకుంఠిత దీక్షతో పనిచేసిన యువకులను అభినందించా రు. యూత్ ఆధ్వర్యంలో సీఐ చరమంద రాజు ఎస్సై నరేష్ లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్, గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్, బత్తిని ధర్మయ్య గౌడ్, చామకూరి గురుస్వామి గౌడ్, నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్, చామకూరి అంజి గౌడ్, బత్తిని శివ, పోలంపల్లి అంజి, మండవ రవికుమార్, పోలంపల్లి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## 'మనుస్మృతి' పేరుతో మహిళల హక్కులను హరించే కుట్ర.. మండిపడిన మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తోందని, మహిళా హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ఘోర ప్రయత్నం జరుగుతోందని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా బీజేపీ వాళ్ళకి రాజ్యాంగం కాదు, మనుస్మృతి కావాలి. మహిళల హక్కులను తొలగించే ప్రయత్నమే ఇది. ఈ మధ్య ఆరెస్సెస్ నేత దత్తాత్రేయ హొసబాలే 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించాలంటూ చేసిన వ్యాఖ్యలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎందుకంటే.. బీజేపీది భయంకరమైన భావజాలం అని రేఖ పేర్కొన్నారు. అంతేకాదు మనుస్మృతిలో మహిళల పరిస్థితి ఎలా ఉండేదో వివరించారు రేఖ. అమ్మాయిలను చదువుకోవడానికి అనుమతించేవారు కాదని, ఆస్తి మీద హక్కు లేదని,. వింతతువులకు పెళ్లి చేయడంపై నిషేధం ఉండేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమ్మాయిలు ప్రేమ వివాహం చేసుకోవడం.. ఉద్యోగం చేయడం, స్వేచ్ఛగా జీవించడం వంటి వాటిని మనువాదులు నేరంగా పరిగణించేవాళ్లని రేఖ తెలిపారు.

**డిమాండ్లు ఇవే**

రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛను కల్పించిందని రేఖ అన్నారు. ఆర్టికల్ 14: సమానత్వం, ఆర్టికల్ 15: లింగ వివక్షను నిషేధించడం, ఆర్టికల్ 16 : సమాన ఉద్యోగ అవకాశాలు, ఆర్టికల్ 21: వ్యక్తిగత గౌరవం, స్వేచ్ఛతో జీవించే హక్కును రాజ్యాంగం మనకు ప్రసాదించిందని ఆమె వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆమె కొన్ని డిమాండ్లు బీజేపీ ముందుంచారు. అవేంటంటే.. మహిళలకు రాజ్యాంగ హక్కులకు పూర్తి రక్షణ ఇవ్వాలి. రాజ్యాంగా ప్రవేశికలోని "సోషలిస్టు", "సెక్యులర్" పదాలను తొలగించకూడదని ఆమె బీజేపీని డిమాండ్ చేశారు. అంతేకాదు ప్రతి మహిళా తన హక్కుల కోసం మాట్లాడాలి. యువత రాజ్యాంగం మీద అవగాహన పెంచుకోవాలి. బీజేపీ ప్రోత్సహిస్తున్న మతపరమైన భావజాలాన్ని అడ్డుకోవాలి అంటే రేఖ పిలుపునిచ్చారు.

## ఇక మీసేవలో ఇసుక బుకింగ్

**అదిలాబాద్ :** ఇసుక సరఫరా విధానంపై తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవా కేంద్రాల్లో బుకింగ్ చేసుకునే విధానాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్‌యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు.రాష్ట్ర ప్రజలకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవలో ఇసుక బుకింగ్ చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అంటే ఇసుక అవసరం ఉన్న వాళ్ళు? నేరుగా మీసేవ కేంద్రాలను సందర్శించవచ్చు. ప్రాథమిక వివరాలతో సులభంగా బుకింగ్ చేసుకోవచ్చు.ఈ కొత్త విధానం ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చు. ప్రజలు వారి సమీపంలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించారు. మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి. ఆ తర్వాత ఇతర వివరాలను ఎంట్రీ చేస్తారు. ఏ ప్రాంతానికి ఇసుక కావాలనే వివరాలను స్పష్టంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో జిల్లా, మండలం, గ్రామం, ల్యాండ్ మార్క్ తో పాటు పిన్ కోడ్ వివరాలను నమోదు చేయాలి. వీటితో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును చెల్లిస్తే బుకింగ్ ప్రాసెస్ పూర్తవుతుంది

## దమ్ముంటే కాపాడుకో.. ఎంపీ రఘునందన్‌కు మరోసారి బెదిరింపు కాల్స్

హైదరాబాద్: భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి.'ఆపరేషన్ కగార్' ఆపాలంటూ రెండు వేర్వేరు నంబర్ల నుంచి వ్యక్తులు ఫోన్ చేశారు. ఏపీ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు 5 బృందాలు రంగంలోకి దిగాయని వారు తెలిపారు. తమ టీమ్‌లు హైదరాబాద్‌లో ఉన్నాయని.. మరికాసేపట్లో చంపేస్తామని హెచ్చరించారు. దమ్ముంటే కాపాడుకోవాలన్నారు. మా ఫోన్లు ట్రేస్ చేసేందుకు యత్నిస్తున్నారని.. తమ సమాచారం దొరకదని చెప్పారు. ఇంటర్నెట్ కాల్స్ వాడుతున్నామని..

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

సీఐటీయూ నాయకులు



**మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):** జులై 9 న జరిగే కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి లు కోరారు. ఆదివారం స్థానిక ఎఫ్ సి ఐ వద్ద సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని తూట్లు పొడిచేందుకుప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల 26 చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల వల్లకార్మికులు శ్రమదోపిడికి గురవుతారని శ్రమకు తగ్గ వేతనం అంద దని, కార్మికుల సంక్షేమం కనుమరుగుఅవుతుందన్నారు. భవిష్యత్తులో కార్మికులకు పని దొరకకుండా పోతుందని దానివల్ల వారికుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు. కొత్తగా అమలు చేస్తున్న లేబర్ కోడులను రద్దు చేయాలని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ రోజున కార్మికులు తమ పనులను బంద్ చేసి సమ్మెలోపాల్గొని స్తంభింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్నాయకులు అంజన్ రావు, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ స్వేచ్ఛ కు ఘన నివాళులు అర్పించిన విలేకరులు



**మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):** ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డ మహిళా జర్నలిస్ట్ స్వేచ్ఛ చిత్రపటానికి ఆదివారం పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి, ఎంతో పట్టుదలతో జర్నలిస్టుగా ఎదిగి పలు ప్రముఖ ఛానల్లో యాంకర్ గా పనిచేసిన స్వేచ్ఛ అర్ధంతరంగా ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితి ఏ జర్నలిస్టుకు రాకూడదని కోరారు. ఆమె ఆత్మహత్య పై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం, అయూబ్,వెంకన్న, మహేష్, మంద సైదులు, రాంప్రసాద్, జయరాజ్, నాగరాజు, నాగేందర్, అరుణ్, సతీష్, ఉమర్, శివకృష్ణ, సైదులు, శ్యామ్, కొండలు,రాజారాం, రవి తదితరులు పాల్గొన్నారు.జర్నలిస్ట్ స్వేచ్ఛ కు ఘన నివాళులు అర్పించిన విలేకరులు మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి): ఇటీవల ఆదివారం పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి, ఎంతో పట్టుదలతో జర్నలిస్టుగా ఎదిగి పలు ప్రముఖ ఛానల్లో యాంకర్ గా పనిచేసిన స్వేచ్ఛ అర్ధంతరంగా ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితి ఏ జర్నలిస్టుకు రాకూడదని కోరారు. ఆమె ఆత్మహత్య పై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం, అయూబ్,వెంకన్న, మహేష్, మంద సైదులు, రాంప్రసాద్, జయరాజ్, నాగరాజు, నాగేందర్, అరుణ్, సతీష్, ఉమర్, శివకృష్ణ, సైదులు, శ్యామ్, కొండలు, రాజారాం, రవి తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులు కరెక్ట్ కాదు


- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న మీడియాపై కొందరు దుండగులు దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం పట్నంలోని క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ శనివారం హైదరాబాద్ పట్టణంలోని మహాన్యూస్ ప్రధాన కార్యాలయం పై కొంతమంది దుండగులు రాళ్ళు, కర్రలు, ఇనుప రాడ్లు ధరించి విచక్షణ రహితంగా దాడులకు పాల్పడటం, సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలోసమస్యలేమన్నా ఉంటే అనేక పరిష్కార మార్గాలు ఉన్నాయని,ఇలాదాడులకు పాల్పడటం సరైనది కాదన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని విచ్చలవిడిగా దౌర్జన్యానికి పాల్పడుతూ ఉంటే తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. చట్ట ప్రకారం దుండగులపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. మహా న్యూస్ యాజమాన్యానికి, మీడియా సోదరులకు అండగా ఉంటామని అన్నారు.

## ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి

పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**కోదాడ టౌన్,జూన్ 29 (ప్రజా జ్యోతి):** కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్లే ప్రధాన రహదారి బాలాజీ నగర్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు పూర్తిగా డ్యామేజ్ అయ్యి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆదివారం తెలుగుదేశం పార్టీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు నాయకులతో కలిసి వెళ్లి రహదారిని పరిశీలించారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రహదారిలో ముఖ్యంగా కూడలి వద్ద రోడ్డు నాణ్యత లేకపోవడంతో కోతకు గురై అస్తవ్యస్తంగా ఉండడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఆర్ అండ్ బి, సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తెదేపా పట్టణ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, గురవయ్య, కొల్లు సత్యనారాయణ, సైదయ్య గౌడ్, నరసయ్య, గద్దే వెంకటేశ్వరరావు, మాదాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కలకోవ ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన

-ఎమ్మార్పీఎస్ దిమ్మె కు,శంకుస్థాపన చేసిన ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ




**మునగాల జూన్ 29(ప్రజా జ్యోతి):-** మహాజన నేతపద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, ఇచ్చిన కార్యచరణలో భాగంగా జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయడంలో భాగంగా ఆదివారం మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి మునగాల మండల కో ఇన్చార్జ్ పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాతకోట్ల బాలయ్య మాదిగ, ల ఆధ్వర్యంలోనూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, హాజరై మాట్లాడుతూ, జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జెండా దిమ్మెలనునిర్మించుకొని ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు, అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన జెండా గద్దె శంకుస్థాపన పనులు ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ చిర్రా శ్రీనివాస్, పెద్ద మాదిగ, కుడుముల వీరయ్య, మాతంగి ఏసుబాబు, చిర్రా అంజయ్య, మంద రాజేష్, పాతకోట్ల సురేష్, మునగాలేటి వెంకటేశ్వర్లు, చిర్రా వీరబాబు, పాతకోట్ల గోవర్ధన్, చీర్ల వంశీ, గద్దల, గిరి, కన్నెకంటి ఉప్పలయ్య, చిర్రా వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్లన్నీ డబుల్ రోడ్లు గా మారుస్తా

**సంస్థాన్ నారాయణపురం నుంచి లచ్చమ్మ గూడెం అంతంపేట వరకు డబుల్ రోడ్డు మంజూరు చేస్తా**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ**



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 29, (ప్రజాజ్యోతి)** మునుగోడు నియోజకవర్గం లోని ఆర్ అండ్ బి రోడ్లన్నింటినీ డబల్ రోడ్డు గా మార్చి నిర్మాణం చేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం నడక కార్యక్రమంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం, గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా లచ్చమ్మ గూడెం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజలు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డబల్ రోడ్డు రహదారులన్నింటిని 3.75 మీటర్ల నుంచి 5.5 మీటర్ల వెడల్పు కు పెంచి రోడ్ల నిర్మాణం చేయిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో సిపిఆర్ నిధుల నుంచి 163. 85 కోట్ల రూపాయలను మంజూరు నుండి లచ్చమ్మ గూడెం మీదుగా గట్టుప్పల వరకు, లచ్చమ్మ గూడ టం నుంచి శివన్నగూడెం వరకు డబల్ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. లచ్చమ్మ గూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. లచ్చమ్మ గూడెం గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీకి నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జక్కలి ఐలయ్య యాదవ్ తో పాటు, నాయకులు జక్కలి విక్రం, పగిల్ల శేఖర్, పర్వసబోయిన నరసింహ, గోశిక రాములు, శంకర్ రెడ్డి, పాలకూరి కాశయ్య, జక్కలి సైదులు, నన్నూరి జగన్, సుధాకర్ రెడ్డి, యాదగిరిరెడ్డి, వీరమల్ల జంగయ్య, సిలివేరు శివ, యాదయ్య, గూదే మహేష్, పగిల్ల నరసింహ, మెరుగు గిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పట్ల నిబద్ధత తో పనిచేసే వారిని సర్పంచులు, ఎంపీటీసీలుగా ఎన్నుకోవాలి

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తా**

**అంతంపేట గ్రామంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ**

**అంతంపేట గ్రామంలో మార్నింగ్ వాక్ లో ఇంటింటికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పర్యటన**



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 29, (ప్రజాజ్యోతి) :** గ్రామ ప్రజలకు నిబద్ధతతో కూడిన సేవ చేసే వ్యక్తులనే సర్పంచులు ఎంపీటీసీలుగా ఎన్నుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలను కోరారు. మార్నింగ్ వాక్ లో భాగంగా ఆదివారం గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో ముచ్చటిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని ఇందిరమ్మ ఇండ్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మరికొందరు అర్హులైన వారికి రెండో జాబితాలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద రాములకు ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయ్యేవరకు కావలసిన డబ్బులు అదనంగా ఇస్తానన్నారు. సోమలింగమ్మ బాధను ఆమె ఇంటి వద్దనే కూర్చుని విని కొడుకులకు ఫోన్ చేసి మంచిగా చూసుకోవాలని సూచించారు. అంతంపేట గ్రామంలో ఇండ్ల పైనుంచి వెళ్తున్న 11 కెవి కరెంటు లైన్ లను వెంటనే తొలగించాలని, లూజ్ వైర్లు వెంటనే సరి చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అంతంపేట నుంచి నామాపురం, దేవులతండా, రాజతండాకు కొత్తగా నిర్మిస్తున్న రోడ్డును ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గట్టుప్పల మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉబ్బపల్లి సోములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, జూన్ 29, (ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి విషయంలో ఉబ్బపల్లి సోములు చేసిన కృషి చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ కుచెందిన సీనియర్ నాయకులు ఉబ్బపల్లి సోములు అభిమానులు, అనుచరులు, కుటుంబ సభ్యుల నడుమ కోలాహలంగా సోములు కాంస్య విగ్రహాన్ని భాస్కర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉబ్బపల్లి సోములు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని,తనకు వ్యక్తిగతంగా చాలా దగ్గరి మిత్రుడు అని గుర్తు చేశారు. అనంతరం సోములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమములో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, ఇనాయత్ అహ్మద్ ఖాన్, ఉబ్బపల్లి సోములు తనయుడు మధుసూదన్ రావు, బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ తాజా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్. బిజెపి నాయకులు, న్యాయవాది చిలుకూరి శ్యామ్, ఎంపిపిజ నాయకులుపరశురాములు, అన్నబీమోజు నాగార్జున చారి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. మాగ్దూమ్ పాషా,మట్టపల్లి సైదయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జ్యోతి పూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శన

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**ఎమ్మెల్యే దృష్టికి హాస్టల్ లో నీ సమస్యలు తీసుకొచ్చిన విద్యార్థినులు**



**మునుగోడు: జూన్,29, (ప్రజా జ్యోతి) న్యూస్..** మునుగోడు మండల పరిధిలోని మహాత్మా గాంధీ జ్యోతి పూలే గురుకుల పాఠశాల దగ్గర ఆదివారం తమ పిల్లల్ని కలవడానికి వచ్చిన తల్లిదండ్రులు ను ప్రజా సమస్యల కోసమే అటుగా వెళు తుండడంతో పట్టణంలోని కమ్మ గూడెం గురుకుల హాస్టల్ దగ్గరికి పేరెంట్స్ రావడంతో హాస్టల్ గేటు ముందు పెద్ద సంఖ్యలో పేరెంట్స్ ఉండడాన్ని చూసి అటుగా తమ వెహికల్స్ ఆపించి మధ్యాహ్నం 1:30 గంటలకు పిల్లల్ని కలవడానికి అనుమతి ఉండడంతో పేరెంట్స్ అందరు గేటు దగ్గర ఎదురుచూస్తున్నారు.. పాఠశాలలోకి వెళ్లి 1:00 గంట సమయానికి లోనికి అనుమతి ఇవ్వాలని డ్యూటీ టీచర్స్ చెప్పారు తరువాత విద్యార్థినిలు ఎమ్మెల్యే దృష్టికి హాస్టల్లో ఉన్న సమస్యలను మంచినీరు రావడంలేదని, భోజనం లో సరిపడా పెట్టడం లేదని కొన్ని సమస్యలను దృష్టికి తీసుకొచ్చారు హాస్టల్ వాడని పిలిపించి త్రాగునీరు విషయంలో భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా చూసుకోవాలని హెచ్చరించారు అలాగే విద్యుత్ సరఫరా సరిగా లేదని చెప్పారు విద్యార్థులు చెప్పడం తోటి వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సమస్య లేకుండా చూడాలన్నారు అలాగే మెస్ కాంట్రాక్టర్ ను పిలిపించి విద్యార్థులకు న్యాయమైన భోజనము సరిపడే విధంగా క్వాలిటీతో భోజనం పెట్టాలని, మరోసారి విద్యార్థినుల నుండి ఎలాంటి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని, హెచ్చరించారు విద్యార్థుల కోరిక మేరకు వాళ్లతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు ఈ కార్యక్రమంలో డిసిసిపి కుంభం శ్రీనివాసరెడ్డి మరియు మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కాంగ్రెస్ సంక్షేమ పాలన దేశానికి ఆదర్శం

**ఉట్కూరి వేమన్ రెడ్డి**



**మల్లేపల్లి, జూన్ 29,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి పేర్కొన్నారు. పేదల సంక్షేమం, రైతు భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,విద్యార్థులకి నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప కృషి చేస్తోందని అలాగే దేవరకొండ నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపే విధంగా శాసన సభ్యులు బాలు నాయక్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్న సమయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చూపిన స్పష్టమైన దిశ, సంకల్పం అభినందనీయం అని అన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో ఫోన్ ఇన్ ప్రోగ్రాం లో మాట్లాడిన నందిగామ సైదులు




**మునగాల జూన్ 29 (ప్రజా జ్యోతి):-**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారం నిర్వహించిన ఫోన్ ఇన్ ప్రోగ్రాంలో మునగాల మండలం కొక్కి రేణి గ్రామ సిపిఎం కార్యదర్శి నందిగామ సైదులు ఎమ్మెల్యేకు మండలంలోని మరియు కోక్కిరేణి గ్రామంలో పలు సమస్యలపై వివరించారు. మునగాలమండల కేంద్రం నుండి గణపవరం ,తిమ్మారెడ్డి గూడెం , కొక్కిరేణి నుండి కీతావారి గూడెం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు మీద ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. .వాటి వలన రాత్రి పగలు ప్రయాణికులకు ప్రమాదాలు జరిగి గాయాలపాలు అవుతున్నారు.. .తక్షణమే విద్యుత్ స్తంభాలు తొలగించాలని విన్నవించడం జరిగింది. అట్లాగే మునగాల మండల కేంద్రం నుండి స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు 100 మీటర్లు మరియు గణపవరం ఓవర్ బ్రిడ్జి ఇరువైపులా సుమారు 500 మీటర్లు రోడ్డు అసంపూర్తిగా కంకర రాళ్లతో ఆర్ అండ్ బి రోడ్డు మీద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. తక్షమే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్డుని పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారికి విన్నవించడం జరిగింది.. మునగాల మండల కేంద్రం నుండి కొక్కిరేణి వరకు ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా కంప చెట్లు ఉపాధి హామీ పనుల ద్వారా తొలగించాలని వివరించడం జరిగింది.. కొక్కిరేణి గ్రామంలో గతంలో మంజూరైన పల్లె దావకాన ,మరియు ఎస్సీ హాస్టల్ భవనాల నిర్మాణానికి స్థలాన్ని సేకరించి నిర్మించాలని విన్నవించడం జరిగింది.. గ్రామంలో బీసీ కాలనీలో డ్రైనేజీ నుండి మురికి వాటరు వెలుటకు చెరువు కాలువల ద్వారా నీళ్లు తొలగించాలని .. అట్లాగే చెరువు కట్ట దగ్గర ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫారం కు ఆన్ ఆఫ్ పని చేయక రెండు సంవత్సరాలుదాటింది.. దాని మూలంగా గ్రామంలో కరెంటు వల్ల తీవ్రంగా ఇబ్బందికరంగా ఉంది.. సంబంధిత కరెంటు అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు.. తక్షణమే ఆన్ ఆఫ్ వేయాలని ఎమ్మెల్యే గారికి విన్నవించడం జరిగింది.. అట్లాగే రైతులకు పంట పొలాలకు రోడ్లు మరియుచెరువు కట్టల పైన సర్కారు పిచ్చి చెట్లు తొలగించుట . గ్రామంలో అసంపూర్తిగా ఉన్నటువంటి డ్రైనేజీలు మరియు సీసీలు మంజూరు చేయాలని వారు కోరారు. గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారని ఆయన అన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,జూలై29(ప్రజా జ్యోతి) :** అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన ఓగిరాల శ్రీధర్ మాతృమూర్తి లీలావతి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన బాధితురాలు కుటుంబ సభ్యులకు ఆదివారం నాగార్జునసాగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో రూ. 42000 సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కొరకు ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయనిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయపడుతుందని అన్నారు. పేదవారు అనివార్య పరిస్థితులలో ప్రైవేట్ ఆస్పత్రులలో చేరి ఆర్థిక ఇబ్బందులకు గురైతే



వారికోసం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్ కు దీటుగా వైద్య సేవలు అందిస్తున్నారని ఈ సేవలను పేదవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయ రామారావు, మాజీ ఎంపీటీసీ అంజమ్మ సర్దార్ నాయక్, రాంబాబు,తేరా హనుమంతు,మున్సబ్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల పాల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల జూన్ 29(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన చైర్మన్ గా జిట్ట రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి నివాసంలో నూతన చైర్మన్ గా ఎన్నికైన జిట్ట రవిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాల సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. నూతన చైర్మన్ జిట్ట రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి చైర్మన్ గా ఎన్నిక



చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని రైతుల సహకారంతో సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, చిట్యాల మాజీ ఎంపీటీసీ ఎద్దులాపూరి కృష్ణ, జిట్టస్వామి, కుక్కల మోహన్, దేశపాక రాజేష్, బొబ్బలి రాంరెడ్డి, ఏర్పుల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్కులనర్సిరెడ్డి మృతి బాధాకరం.

-కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి.



**మునగాల జూన్ 29 (ప్రజాజ్యోతి):-** మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్కుల నర్సిరెడ్డి శనివారం సాయంత్రం అకాల మరణం చెందడం బాధాకరం అని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం ముకుందాపురం గ్రామంలో నర్సిరెడ్డి పార్థివ దేహానికి పూల మాల వేసి,నివాళులు అర్పించిన నాగిరెడ్డి,యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, సి పి యం నాయకులు బోళ్ళ కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, సి పి యం గ్రామ శాఖ కార్యదర్శి సరికొండ నాగరాజు,నర్రా శేషి రెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరేగూడెం పాలసంఘం నూతన కమిటీ ఎన్నిక

పాలకవర్గాన్ని అభినందించిన మాజీ ఏఎంసీ




**చిట్యాల జూన్ 29 (ప్రజా జ్యోతి)బీ** అరెగూడెం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా నాగులగాని అండమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఎన్నికల్లో నూతన డైరెక్టర్ లుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొలను యాదమ్మ, సాపిడి సత్తమ్మ లు ఎన్నికయ్యారు. అనంతరం చైర్మన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్ లను మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాసమల్ల జానయ్య, నాయకులు నాగంపల్లి కిషోర్, షాపిడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత.



**మునగాల జూన్ 29 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన పాతకోట్ల నరేష్ బాబు కు 40,500, మేడం వీరబాబు కు 27,500 సీఎం ఆర్ ఎఫ్ నిధుల నుండి చెక్కులు రాగా వారికి కలకోవ గ్రామంలో లబ్ధిదారులకు ఆదివారం అందజేయడం జరిగిందని కలుకోవా గ్రామ శాఖ అధ్యక్షుడు పనస శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకోవడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి ఆప్పారావు , మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్ ,పనస అంజయ్య , గుండు శ్రీను, పనస సైదులు, సిపిఎం నాయకులు మండవ వెంకటాద్రి, పాతకోట్ల లింగయ్య, కొంపెల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలు గవ్వల శైలజ పదవి విరమణ

**నల్గొండ జూన్ 29 ( ప్రజా జ్యోతి)** నల్గొండ మండలం అప్పాజీపేట హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన గవ్వల శైలజ పదవి విరమణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు వివిధ శాఖల ఉద్యోగులు స్నేహితులు బంధువులు రవీందర్ శైలజ దంపతులను పూలమాలలతో సాల్వలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆయురారోగ్యాలతో ఉంటూ సామాజిక కార్యక్రమాలు చేపడుతూ కుటుంబ సభ్యులతో శేష జీవితం గడపాలని ఆకాంక్షించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని ఉద్యోగరీత్యా చేసిన సేవలు స్థిర కాలంగా నిలిచి ఉంటాయని ప్రతి ఉద్యోగి విధినిర్వహణలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గవ్వల లిఖిల్ తేజ, మౌనిక, బాల వీరాంజనేయులు,,



నరేష్,గవ్వల శ్రీనివాస్, భాగ్యమ్మ,రేణుక, రామచంద్రమ్మ,డాక్టర్ ఇమ్మానియేల్,డాక్టర్ రోహిత్ నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి తో పాటు టిఆర్ఎస్ నాయకులు రావుల శ్రీనివాస్ రెడ్డి,ఉద్యోగులు బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో క్రీడాకారులను అభినందించిన వేముల వీరేశం

**చిట్యాల జూన్ 29(ప్రజా జ్యోతి)బీ** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 25 నుండి 27 వరకు తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో 8వ ఓపెన్ నేషనల్ తైక్వాండో చాంపియన్షిప్ జరిగింది ఇందులో చిట్యాల కు చెందిన తైక్వాండో క్రీడాకారులు అండర్ 27 రాధారపు ప్రణయ్ మణిదీప్, చికిలం మెట్ల సాహిత్, అండర్ 21 బాలుల స్వర్ణ జూనియర్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. అండర్ 47 లో భీమిరెడ్డి జ్ఞాన కౌశిక్ రెడ్డి, అండర్ 52 బాలురు విభాగంలో ఓర్సు ధావన్ స్వర్ణ పతకం సాధించారు. అండర్ 57 మూడో సాయి గణేష్ అండర్ 53 సాయి శ్రీనివాస్ రజిత పతకం సాధించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశము ఆయన నివాసంలో కలిశారు ఆయన పథకాలు సాధించిన



తైక్వాండో క్రీడాకారులను,మాస్టర్ పట్టిడ సుధాకర్,శిక్షకుడు ఫణీంద్ర కుమార్ లను అభినందించి భవిష్యత్తులో తైక్వాండో క్రీడలో ఈ అత్యధిక విజయాలు సాధించి పథకాలు జిల్లాకు నియోజకవర్గానికి మండలానికి తీసుకురావాలని సూచించారు.

# రైల్వే ఉద్యోగి చేగొండి దామోదర్ పదవి విరమణ

**నల్గొండ జూన్ 29 (ప్రజా జ్యోతి)** ఎక్స్ ఆర్మీ,రైల్వే ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న చేగొండి దామోదర్ పదవి విరమణ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగులు,కుటుంబ సభ్యులు, వివిధ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు దామోదర సుజాత దంపతులను సాల్వలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని గడపాలని ఆయురారోగ్యాలతో ఉంటూ సామాజిక కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజా గాయకుడు గద్దర్ నర్సిరెడ్డి పాటలు పాడుతూ పదవి విరమణ కార్యక్రమానికి వచ్చిన సహచర ఉద్యోగులను, కుటుంబ సభ్యులను స్నేహితులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ అభిలాష్ డాక్టర్



మధుప్రియ, డాక్టర్ కె కార్తీక్ డాక్టర్ ఎస్ ఎస్ పూజిత, డాక్టర్ ఇమ్మానియేల్, డాక్టర్ రోహిత్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

: పోచారం శ్రీనివాస్ రెడ్డి

స్నేహానికి షష్టి పూర్తి చేసుకోవడం మరువలేనిది

**నార్కట్ పల్లి జూన్ 29(ప్రజా జ్యోతి)బీ** నార్కట్ పల్లి మండలం గోపాలయపల్లి శ్రీవారి జాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో పాఠశాల మిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన మాజీ శాసనసభ స్పీకర్,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అనంతరం జరిగింది ఇప్పటికీ 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మా క్లాస్ మెట్ గుడి చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి పిలుపు మేరకు వేణుగోపాల స్వామి సన్నిదిలో మిత్రులం కలవడం సంతోషముగా ఉంది. పెళ్లికి షష్టిపూర్తి, వయసుకి షష్టిపూర్తి ఉంటుంది కానీ



స్నేహానికి షష్టిపూర్తి చేసుకోవడం మరువలేని రోజు గుడిని ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన మోహన్ రెడ్డికి నా ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సరళ మైసమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దంపతుల పూజలు

ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన దేవాలయం కమిటీ అధ్యక్షుడు

సంస్థాన్ నారాయణపురం,



**జూన్ 29, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లోని సరళ మైసమ్మ దేవాలయం లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా రాజగోపాల్ రెడ్డి దంపతులు అక్కడికి వెళ్లారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యేలు సన్మానించారు.

## పాముకుంటలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**రాజాపేట జూన్ 29 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో 2008- 2009 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకొని తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తులను కుటుంబ స్థితిగతులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధులు నేర్పిన గురువులు. సత్యనారాయణ, రమేష్ సైమల, శశిరేఖ, శ్రీనివాస్,జానయ్య పెంట రమేష్, కేశవులు పుష్పలత, ప్రకాశం, ఘన స్వాగతం పలికి వేదికపై శాలువా,పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా సహపంక్తి భోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని ఆనందంగా గడిపారు.

# కుల సంఘుల అభ్యున్నతే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం





**అంబేద్కర్, రెడ్డి, గౌడ, యాదవ సంఘుల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

**చౌటుప్పల్, జూన్ 29 ( ప్రజా జ్యోతి )** అన్ని కులాల అభ్యున్నతే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు  వెంకటయ్య అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఉబ్బు వెంకటయ్య,ఆకుల ఇంద్రసేన రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేన రెడ్డిలు మాట్లాడుతూ...గతంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కుల సంఘాలను నిర్మిస్తున్నారన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ధ్యేయం అన్నారు. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి  కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ వైద్యులు కేవలం ప్రధమ చికిత్స మాత్రమే చేయాలి

**మండల వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు**

**దామరచర్ల, జూన్ 29,(ప్రజాజ్యోతి):** గ్రామీణ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆడవత్ నాగేశ్వరావు అన్నారు, దామరచర్ల మండలం కేంద్రంలో వైష్ణవి హోటల్ నందు ఆదివారం  మండల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దోరేపల్లి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ నాగేశ్వరరావుమాట్లాడుతూ గ్రామీణ వైద్యులు విచ్చలవిడిగాయాంటీబయాటిక్స్ మందులు వాడరాదని గ్రామాల్లో గ్లూకోజ్ బాటిల్స్ ఎక్కించ  రాదని,క్వాలిఫైడ్ డాక్టర్ రాసిన మందులు మాత్రమే వాడాలని అన్నారు. అర్హతకు మించి గ్రామీణ వైద్యులు వైద్యానికి పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ లోటస్ హాస్పిటల్ యాజమాన్యం రాంబాబు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారములుఅందిస్తాను అన్నారు. ఈ కార్యక్రమం కు జిల్లా గౌరవ అధ్యక్షుడు కాశీ విశ్వనాథం,జిల్లా గౌరవ



సలహాదారులు డాక్టర్ చందాల సదానందం ,మండల ఉపాధ్యక్షుడు బుర్రి కిరణ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పులి నరసయ్య , ప్రధాన కార్యదర్శి రామావత్ నరేష్ , నాగేశ్వరరావు  ,పులి శ్రీను, భాష,వినోద్ సైదా, దసురు, సాయికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

**జూలై 9న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలీ**

**అల్ హమాలీ వర్కర్స్ పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు**




**మునగాల జూన్ 29 (ప్రజాజ్యోతి):-** బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు. ఆదివారం నాడు జరిగిన మునగాల మండలం హమాలీ కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశం లో నెమ్మాది మాట్లాడారు.  బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్ కోడులను తేవడం వల్ల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను మరింత కట్టు బానిసలుగా చేస్తున్నారని ఆయన అన్నారు . దేశం లో ఎగుమతి దిగుమతి చేసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేక పోవడం అన్యాయమన్నారు.హమాలీ పని చేస్తున్న హమాలీ కార్మికులకు నడుములు వంచి, బరువులు మోసి పని చేయడం వల్ల మోకాళ్ల నొప్పులు, గుండె జబ్బులు, టిబి జబ్బులు వచ్చి ముప్పై ఏండ్ల కు వృద్ధాప్యం లోకి వస్తూ చనిపోతున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జులై 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె లో అన్నీ రంగాల లో పని చేసే కార్మికులు అసంగిటిత రంగ కార్మికులు, ప్రభుత్వ సెక్టార్ లో పని చేసే ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని నెమ్మాది కోరారు. ఈ సమావేశం లో సీఐటీయూ మునగాల మండల కన్వీనర్ బచ్చుల కూర స్వరాజ్యం, హమాలీ యూనియన్ అధ్యక్షుడు మైసయ్య గౌడ్, అంజయ్య, మురళి, సైదులు సాలయ్య, జంబయ్య, వీరన్న, జానయ్య, మోహన్, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

**: డివైఎఫ్ఐ**




**చిట్యాల జూన్ 29(ప్రజా జ్యోతి)బీ** డి వై ఎఫ్ ఐ చిట్యాల మండల కమిటీ సమావేశం ఆదివారం నాడు స్థానిక మేకల లింగయ్య భవనంలో జరిగింది  ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా  డివైఎఫ్ఐ  జిల్లా కార్యదర్శి మల్లం  మహేష్ హాజరై మాట్లాడుతూ యువత  డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ బానిసలుగా అవుతున్నారు 17 సం. నుండి 40 సం. లోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దిన దిన గండం గా గడుపుతూ ఇలాంటి డ్రగ్స్  గంజాయి  ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతునారన్నారు ప్రభుత్వాలు పాలకులు మారుతున్నారు యువత పరిస్థితి మాత్రం  రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది వాటి నివారణకు ప్రభుత్వం క్రీడాలను ప్రోత్సాహం అందించాలి ఈ కార్యక్రమంలో పంది నరేష్, డివైఎఫ్ఐ  మండల కార్యదర్శి వడ్డగాని మహేష్,డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్,మండల సహాయక కార్యదర్శి కునూరు గణేష్ ,నాయకులు అవిశెట్టి  మహేష్, భరత్, మనోజ్, వివేక్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ‘మనుస్మృతి’ పేరుతో మహిళల హక్కులను హరించే కుట్ర.. మండిపడిన మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తోందని, మహిళా హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి  విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ఘోర ప్రయత్నం జరుగుతోందని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా బీజేపీ వాళ్ళకి రాజ్యాంగం కాదు, మనుస్మృతి కావాలి. మహిళల హక్కులను తొలగించే ప్రయత్నమే ఇది. ఈ మధ్య ఆరెస్సెస్ నేత దత్తాత్రేయ హొసబాలే ‘సోషలిస్ట్’, ‘సెక్యులర్’ అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించాలంటూ చేసిన వ్యాఖ్యలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎందుకంటే.. బీజేపీది భయంకరమైన భావజాలం అని రేఖ పేర్కొన్నారు.  అంతేకాదు మనుస్మృతిలో మహిళల పరిస్థితి ఎలా ఉండేదో వివరించారు రేఖ. అమ్మాయిలను చదువుకోవడానికి అనుమతించేవారు కాదని, ఆస్తి మీద హక్కు లేదని,. వింతతువులకు పెళ్లి చేయడంపై నిషేధం ఉండేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమ్మాయిలు ప్రేమ వివాహం చేసుకోవడం.. ఉద్యోగం చేయడం, స్వేచ్ఛగా జీవించడం వంటి వాటిని మనువాదులు నేరంగా పరిగణించేవాళ్లని రేఖ తెలిపారు.

**డిమాండ్లు ఇవే**

రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛను కల్పించిందని రేఖ అన్నారు. ఆర్టికల్ 14: సమానత్వం, ఆర్టికల్ 15: లింగ వివక్షను నిషేధించడం, ఆర్టికల్ 16 : సమాన ఉద్యోగ అవకాశాలు,